Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | శనివారం 15.06.2024

DYNAMIC

## జులై 15 నాటికి ఇంటర్ విద్యార్థులకు బ్యాక్ ప్యాక్: మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో



- * విద్యాశాఖ అధికారులతో నారా లోకేశ్ సమీక్ష
- * విద్యారంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ పై చర్చ
- * మధ్యాహ్న భోజనం, సిలబస్ పై అధికారులకు సూచనలు
- * పలు అంశాలపై నివేదికలు కోరిన లోకేశ్

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు – త్వరలోనే ఐపీఎస్‌లకూ స్థానచలనం!

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాత్కాలికంగా బదిలీ ప్రక్రియ చేపట్టింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఉన్న పలువురు అధికారులను మార్చింది. ఆ తర్వాత రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలు కావడంతో బదిలీ ప్రక్రియను నిలిపివేసింది. ఎన్నికలు ముగిసినందున పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా భారీ ఎత్తున ఐఏఎస్‌లకు స్థానచలనం కల్పించింది.

బదిలీ అయిన కలెక్టర్లు వీరే :

- * తెలంగాణలో 20 మంది ఐఏఎస్ ల బదిలీ
- * ఖమ్మం కలెక్టర్ గా మొజామిల్ ఖాన్
- * నాగర్ కర్నూలు కలెక్టర్గా
- * బదావత్ సంతోష్
- * రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- * కరీంనగర్ కలెక్టర్ గా అనురాగ్ జయంతి
- * కామారెడ్డి కలెక్టర్ గా ఆశిష్ సాంగ్వాన్
- * భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్
- * జయశంకర్ భూపాల్ పల్లి కలెక్టర్ గా రాహుల్ శర్మ
- * నారాయణపేట కలెక్టర్ గా సిక్తా పట్నాయక్
- * పెద్దపల్లి కలెక్టర్గా కోయ శ్రీహర్ష
- * హన్మకొండ కలెక్టర్ గా ప్రావీణ్య బదిలీ
- * జగిత్యాల కలెక్టర్ గా సత్య ప్రసాద్
- * మహబూబ్ నగర్ కలెక్టర్ గా విజయేంద్ర బోయి
- * మంచిర్యాల కలెక్టర్గా కుమార్ దీపక్
- * వికారాబాద్ కలెక్టర్గా ప్రతీక్ జైన్
- * నల్గొండ కలెక్టర్గా నారాయణ రెడ్డి
- * వనపర్తి కలెక్టర్గా ఆదర్శ్ సురభి
- * సూర్యాపేట కలెక్టర్గా తేజస్ నందలాల్ పవార్
- * వరంగల్ కలెక్టర్గా సత్య శారదా దేవి
- * ములుగు కలెక్టర్గా టీఎస్ దివాకరా
- * నిర్మల్ కలెక్టర్గా అభిలాష అభినవ్ బదిలీ

## ప్రజాభవన్లో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



తెలంగాణవీణ, హైదరాబాద్

మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా శనివారం మధిర మండల కేంద్రంలోని పలు సేవా సధనాలలో, అనాథ శరణాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మధిర మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



తెలంగాణవీణ, హైదరాబాద్

కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్ నగర్ మరియు వినాయక్ నగర్ ఫేస్ –3 లో 40 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పనుల్లో జాప్యం జరిగింది అని నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి , BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, DGM సతీష్ ,AE రోహిత్ కాలనీల అధ్యక్షులు ,BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ భార్యకు కోర్టు నోటీసు

తెలంగాణవీణ,జాతీయం



ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు శనివారం నోటీసులు జారీ చేసింది. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కోర్టుకు హాజరైనప్పుడు తీసిన వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించాలని సూచించింది. దీనిపై జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ, అమిత్ శర్మలతో కూడిన బెంచ్ ఆదేశాలిచ్చింది. కేజ్రీవాల్ గతంలో రౌస్ అవెన్యూ కోర్టులో చేసిన ప్రసంగం కాసేపటికే సోషల్ మీడియాలో కనిపించింది.

## లోటస్‌పాండ్‌లో జగన్ ఇంటి ముందు అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన జీహెచ్ఎంసీ అధికారులు



తెలంగాణవీణ, హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఏపీ మాజీ సీఎం జగన్ ఇంటి ముందున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. లోటస్‌పాండ్‌లోని ఇంటి ముందు అక్రమంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ షెడ్లను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. రహదారికి అడ్డంగా ఉన్నాయని ఫిర్యాదులు రావడంతో 3 షెడ్లను కూల్చివేశారు.

## భూ వివాదాల పరిష్కారానికి త్వరలో రెవెన్యూ ట్రైబ్యునల్



తెలంగాణవీణ, హైదరాబాద్

రాష్ట్రంలో నెలకొన్న భూ వివాదాల పరిష్కారానికి త్వరలో రెవెన్యూ ట్రైబ్యునల్ ఏర్పాటుచేయనున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం హడావిడిగా, అధ్యయనాలు ఏవీ లేకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని, దీనివల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్‌కుమార్, మధుసూదన్‌లతో మంత్రి భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధ సమస్యలు ఎదుర్కొనడాన్ని తాను స్వయంగా గమనించానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పెండింగ్ సమస్యలన్నీ త్వరలో కొలిక్కి వస్తాయని భరోసా ఇచ్చారు. ధరణి కమిటీ 18 రాష్ట్రాల్లోని ఆర్ఓఆర్ చట్టాలను అధ్యయనం చేసిందని తెలిపారు. భూమికి సంబంధించి ముఖ్యమైన చట్టాలన్నీ కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని, ఆ ప్రకారం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న లోపభూయిష్టమైన ఆర్ఓఆర్–2020 చట్టం, దానితోపాటు ఏర్పడిన ధరణి పోర్టల్‌లో మార్పులు తీసుకొస్తామన్నారు. సామాన్యులకూ సులువుగా అర్థమయ్యేలా, అందుబాటులో ఉండేలా మార్పులుంటాయని వివరించారు.

## అమెరికాలో షాకింగ్ ఘటన... భారతీయ యువతి కాల్చివేత



తెలంగాణవీణ,జాతీయం

- * అమెరికాలోని న్యూజెర్సీలో సంఘటన
- * జలంధర్‌కు చెందిన జస్వీర్ కౌర్ అనే యువతిని కాల్చిచంపిన గౌరవ్ గిల్
- * ఇదే కాల్పుల్లో ఆమె సోదరి గగన్‌దీప్ కౌర్‌కు గాయాలు
- * పోలీసుల అదుపులోకి నిందితుడు
- * ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత కాన్సులేట్